ప్రజాశక్తి
బుధవారం 20 నవంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ

● కృష్ణలంకలో నడిరోడ్డుపై ఘర్షణ ● భూ కబ్జా వ్యవహారంలో ఆధిపత్య పోరు

ప్రజాశక్తి - విజయవాడ : తూర్పు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల రెచ్చిపోతున్నారు. వారిలో వారే రెండు గ్రూపులుగా విడిపోయి నడిరోడ్డుపై బాహాబాహీకి దిగుతున్నారు. ఆదిపత్యం, పంపకాల్లో తేడాలతో రోడ్డెక్కుతున్నారు. విజయవాడ కృష్ణలంక 22వ డివిజన్ పద్మావతి ఘాట్-ఇ-3 వద్ద స్వర్గపురి రోడ్డుకు చెందిన ఐదారు గజాల స్థలం కబ్జా వ్యవహారంలో డివిజన్‌లోని టిడిపికి చెందిన రెండు గ్రూపులకు చెందిన నాయకులు మంగళవారం ఉదయం నడిరోడ్డుపై ఘర్షణకు దిగారు. కృష్ణలంక మెయిన్ రోడ్డు నుంచి ఫీడర్ రోడ్డుకు మళ్లే కార్నర్ పాయింట్ వద్ద ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. పెద్ద పెద్ద అరుపులు, కేకలు, బెదిరింపులకు దిగి, సుమారు గంటన్నర సేపు నడిరోడ్డుపై వీరంగం సృష్టించారు. పెద్దఎత్తున జనం గుమిగూడి చూస్తున్నా ఎవరూ తగ్గలేదు. దీంతో జనం ముక్కున వేలేసుకోవాల్సి వచ్చింది. స్వర్గపురిరోడ్డుకు చెందిన ఐదారు గజాల స్థలాన్ని ఆక్రమించి, దానిలో ఇదే డివిజన్‌కు చెందిన ఎస్.రమ అనే మహిళకు బడ్డీ కొట్టును పెట్టించేందుకు టిడిపి నాయకుడు నడికొప్పుల రవితో కలిసి కొందరు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఈ వ్యవహారంలో పెద్దమొత్తంలో డబ్బులు చేతులు మారాయని రవి వ్యతిరేక గ్రూపుకు చెందిన పార్టీ డివిజన్ అధ్యక్షుడు అన్నారావు, మరికొందరు బాహాటంగానే ఆరోపణలకు దిగారు. ఈ స్థలంలో బడ్డీ కొట్టు పెట్టించాలని రవి, వద్దని డివిజన్ అధ్యక్షుడు పలిశెట్టి అన్నారావు మధ్య రెండు వారాల నుంచి వివాదం నలుగుతూనే ఉంది. అన్నారావుకు జనసేన డివిజన్ అధ్యక్షులు తోట శ్రీను కూడా మద్దతుగా నిలిచారు. మూడడుగుల ఎత్తుగా ఉన్న స్థలాన్ని తొవ్వి, దానిని చదును చేసేపనికి రవి పూనుకున్నారు. దీంతో అన్నారావుకు, రవికి మధ్య మాటల యుద్ధం సాగింది. జనసేన డివిజన్ అధ్యక్షుడు తోట శ్రీనుతో కలిసి బైక్‌పై ఘటనా ప్రాంతానికి చేరుకున్న అన్నారావు... పెద్దగా కేకలు వేసుకుంటూ.. "ఎవడ్రా ఈ స్థలాన్ని ఆక్రమింది" అంటూ ఊగిపోతూ కొద్ది దూరంలో ఉన్న రవిపై చేయి చేసుకున్నారు. రవి కూడా అన్నారావుపై చేయిచేసుకున్నాడు. దీంతో వారిద్దరి మధ్యా ఘర్షణ చోటుచేసుకుంది. చివరకు రెండు గ్రూపులకు చెందిన వారు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. మరోవైపు ఈవ్యవహారంలో రమతో అక్కడ బడ్డీ కొట్టు పెట్టించాలని, అధికారులు ఎవరూ కూడా ఆపడానికి వీలులేదని రవికి మద్దతుగా సోమవారం రాత్రి ఓ సీనియర్ కార్పొరేటర్ ఈ ప్రాంతానికి వచ్చి సిఐ, ఇతర పోలీసులకు హెచ్చరిక జారీ చేసినట్లు తెలిసింది. తీరిగ్గా అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. అక్కడే ఉన్న టౌన్‌ప్లానింగ్ సెక్రటరీ, సంబంధిత ఉద్యోగులు కూడా ప్రేక్షకపాత్ర వహించారు.

నడిరోడ్డుపై ఘర్షణకు దిగి, రవికి వేలు చూపుతూ హెచ్చరిస్తున్న అన్నారావు

ప్రపంచ బ్యాంకు బృందం పర్యటన

● ప్రభుత్వ పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి - గన్నవరం, ఉంగుటూరు : కష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజీగూడెంలో మోడల్ ఫౌండేషన్ స్కూల్, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని శ్రీ అన్నే సీతారామయ్య జడ్పీ హైస్కూల్ (పీఎంశ్రీ)ను మంగళవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బందం సందర్శించింది. ఈ సందర్శనకు సమగ్ర శిక్షా ఎస్పీడీ శ్రీ బి.శ్రీనివాసరావు నేతృత్వం వహించారు. పాఠశాలలో విద్యా విధానాలు, విద్యార్థుల అభ్యాస పద్ధతులు, సృజనాత్మకత, విద్యా ప్రమాణాలను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను సమీక్షించారు. అనంతరం విద్యార్థులతో మమేకమయ్యారు. ప్రతినిధులు అడిగి ప్రశ్నలకు చక్కని సమాధానాలిచ్చి ఆకట్టుకున్నారు. తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయుల బోధన పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాభివద్ధికి విద్యా శాఖా చేస్తున్న కషి అభినందనీయమని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ప్రశంసించారు.

మోడల్ ఫౌండేషన్ స్కూల్లో చిన్నారులతో కాసేపు

అనంతరం గన్నవరం మండలం దావాజీగూడెంలో మోడల్ ఫౌండేషన్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు విద్యార్థులతో ఆత్మీయ చర్చ నిర్వహించారు. విద్యార్థుల దష్టిని, అభిరుచులను అర్థం చేసుకోవడానికి (మిగతా 2లో)

గన్నవరం మండలం దావాజీగూడెంలో మోడల్ ఫౌండేషన్ స్కూల్ చిన్నారులతో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు

పెద్దవరం కొండను కొల్లకొడుతున్న 'క్రక్స్'

ప్రజాశక్తి - నందిగామ : ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం పెద్దవరం గ్రామంలోని కొండను కొందరు అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. పెద్దవరం కొండను ఎపిఐఐసికి బదలాయించినా మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు లేకుండా కొండగట్టు గ్రావెల్‌ను క్రక్స్ బయోటెక్ కంపెనీ యాజమాన్యం కొల్లగొడుతోంది. గత పదిరోజుల నుండి 15 టిప్పర్లతో రాత్రి సమయంలో భారీ మిషన్ల సహాయంతో తీసి నందిగామ నేషనల్ హైవే రోడ్డుకు అక్రమంగా తరలిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. ఇందుకు అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు చేస్తున్నా స్పందించకపోవడమే ఇందుకు ఉదాహరణ అని ప్రజలు విమర్శిస్తున్నారు.

పెద్ద వరం కొండ పై అక్రమంగా గ్రావెల్ తవ్వకాల దశ్యం

వంశీ అనుచరుల అరెస్టు

● కంకిపాడు స్టేషన్‌కు తరలింపు

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ప్రధాన అనుచరులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆయన ప్రధాన అనుచరులు, వైసిపి నాయకులైన ఓలుపల్లి మోహనరంగా, అనగాని రవి, భీమవరపు యతేంద్ర రామకష్ణ (రాము), మేచినేని బాబు, సూరపనేని అనీల్, గోన్నూరి సీమయ్య, జి.అంజయ్యలను అరెస్టు చేసేందుకు వారి ఇళ్ల వద్ద తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో పోలీసులను మొహరించారు. తలుపులు కొట్టి లోపలకు ప్రవేశించి అరెస్టు చేశారు. అనగాని రవి ఇంటి వద్ద పోలీసులను ఆయన కుటుంబ సభ్యులు ప్రతిఘటించడంతో గొడవ జరిగింది. అనంతరం వారిని కంకిపాడు పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత కొందరిని మరో స్టేషన్‌కు మార్పు చేశారు.

టిడిపి నాయకుడు కాసరనేని రంగబాబుపై దాడి కేసులో వంశీ అనుచరులను అరెస్ట్ చేశారని సమాచారం. గత ఏడాది కేసరపల్లి శివారు దుర్గాపురం పార్క్ ఎలైట్ హోటల్ వద్ద కొంత మంది సుపారీ వ్యక్తులు రంగబాబుపై కర్రలతో దాడిచేసి తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనలో మాజీ ఎంఎల్ఎ వంశీ, ఆయన అనుచరుల హస్తముందని అప్పట్లోనే బాధితుడు రంగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఇచ్చిన తర్వాత వంశీ అనుచరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం చర్చనీయాంశమైంది. అరెస్టయిన నేతల కుటుంబ సభ్యులు కంకిపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ వారి గురించి ఆరా తీశారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంపై దాడి కేసులో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. మరి కొంతమంది కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిడిషన్ వేశారు.

కంకిపాడు పోలీసుస్టేషన్ వద్ద పోలీసుల హడావుడి

పోలీస్ స్టేషన్ వద్ద రంగా కుటుంబ సభ్యులు

21న ప్రపంచ మత్స్య దినోత్సవం

● హాజరుకానున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-విజయవాడ : మత్స్య కారులు, ఆక్వా రైతులకు టెక్నాలజీని అనుసంధానం చేయడం ద్వారా ఉత్పత్తి ఖర్చులు తగ్గించి స్థిరమైన లాభాలు పొందేవిధంగా అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నదని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ టి. డోలా శంకర్ అన్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకి లోని మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా విజయవాడలో నిర్వహించనున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ నిర్వహించే ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయ మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరపు అచ్చెం నాయుడు, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర మారుమూలల నుండి మత్స్యకారులు, ఆక్వా రైతులు, (మిగతా 2లో)

స్మార్ట్ సిటీగా విజయవాడ

● ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : సమిష్టి భాగస్వామ్యంతో విజయవాడను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పట్టణాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రధాన ప్రాంతాలు, శివారు, కొండ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడను స్మార్ట్ సిటీగా తయారు చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. పశ్చిమ శాసనసభ్యులు సుజన చౌదరి మాట్లాడుతూ విజయవాడ నగర అభివద్ధిపై పూర్తి దష్టి సారించడం తోపాటు రోడ్లు, రైల్వే బ్రిడ్జిలు, శానిటేషన్, స్మార్ట్ టాయిలెట్లు, స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ల ఏర్పాటుతోపాటు ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ వంటి పలు సుందరీకరణ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివద్ధికి బాధ్యతగా బకాయి దారులంతా సహకరించాలని కమిషనర్ కోరారు. బకాయి దారుల నుంచి రావాల్సిన మొండి బకాయిలను వసూలు చేయాలని సంబంధిత విభాగం అధికారులను కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఎస్ఇ పి సత్యకుమారి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కేశినేని శివనాథ్, చిత్రంలో ఎంఎల్ఎ సుజనా చౌదరి, విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధివర్గం ఆయనను కలిసింది. రాజధాని అమరావతి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కలిమిశ్రీ, నాయకులు సురేష్ బాబు కుర్రా, బి.జనార్ధన్ రెడ్డి, అనిల్ కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.5 లక్షల విలువైన సుమారు 27.5 గ్రాముల బంగారు ఆభరణాలు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ముద్దాయిల అరెస్టును చూపారు. భవానీపురం సభాపతి రోడ్డులో నివసించే ఓ మహిళ మెడలో స్వాతి సెంటర్ సమీపంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు నానుతాడు లాక్కొని పారిపోయారు. దీంతో బాధితురాలు భవానీపురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్టు చేశారు. విచారణలో నిందుతుడు సెడగం కుమార్‌గా గుర్తించారు. ఇతడు హైదరాబాద్‌లో పాత నేరస్తుడు. ఎటిఎం కార్డులను మార్పిడి చేసి వద్ధులను చీటింగ్ చేసిన ఆరు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అనేకసార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. అలాగే అమలాపురంనకు చెందిన అతని జైలు స్నేహితుడైన యాలాంగి కష్ణబాబు కూడా పలు బైక్ దొంగతనాల కేసుల్లో అనేక మార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ద్విచక్ర వాహనం కూడా అమలాపురంలో దొంగతనం చేసినదిగా గుర్తించారు. సిసిఎస్ సిఐ ఎం. రామ్‌కుమార్, భవానీపురం సిఐ కె.ఉమామహేశ్వరరావు తమ సిబ్బందితో ప్రత్యేక బందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకున్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి నిందితుల అరెస్టును చూపుతున్న భవానీపురం పోలీసులు

నిర్మాణమే కాదు.. నిర్వహణా ఆదర్శంగా ఉండాలి

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

పోస్టర్ ఆవిష్కరణలో పట్టాభి, ఇన్చార్జి కలెక్టర్ నిధి మీనా తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ : గత పదేళ్లలో స్వచ్ఛత, పరిశుభ్రతలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల (సీఎస్‌సీ) నిర్మాణంతోపాటు నిర్వహణలోనూ ఆదర్శంగా నిలవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా నీటి, పారిశుద్ధ్య మిషన్ (డీడబ్ల్యూఎస్ఎం) సమావేశంతో పాటు ప్రత్యేక కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎండీ బి.అనిల్ కుమార్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తదితరులు పాల్గొన్నారు. మన మరుగుదొడ్లు-మన గౌరవం, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోండి-ఆనందంగా జీవించండి అంటూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. సమాజానికి విశేష సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడంతో పాటు లబ్ధిదారులకు వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

టిడిఆర్ బాండ్లను పారదర్శకంగా పరిశీలించండి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : టిడిఆర్ పనులను పారదర్శకంగా పరిశీలించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. విఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన మంగళవరం టిడిఆర్ బాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గుణదల, డోర్నకల్ రోడ్డు, ఎంజి రోడ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు గల ప్రాంతాలలో టిడిఆర్ బాండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను కమిటీ ముందు ప్రవేశపెట్టారు. ఇప్పుడు వరకు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 31 టిడిఆర్ బాండ్లను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సజన, ఆర్‌డి, డిటిసిపి రాజమహేంద్రవరం శ్రీనివాస్ మూర్తి, డిటిసిపి (ఏపీ సిఆర్‌డిఏ) వి.సునీత, సెంట్రల్ తహశీల్దార్ వెంకట రామయ్య, నార్త్ తహశీల్దార్ సూర్యారావు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్లు ఆరిఫ్ (గాంధీనగర్), రేవంత్ (పటమట), నందీశ్వర రావు (గుణదల), అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు పాల్గొన్నారు.

సిపిఎస్, జిపిఎస్ విధాన పునఃసమీక్ష ఏమైంది? : వైసిపి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో సిపిఎస్, జిపిఎస్ విధాన పునఃసమీక్ష హామీ ఏమైందని వైసిపి ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నలమారు చంద్రశేఖర రెడ్డి టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము గెలిస్తే ఈ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోద యోగ్యమైన పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారని, కానీ వారి ప్రభుత్వం వచ్చి దాదాపు 6 నెలలు కావస్తున్నా ఇంకా ఎక్కడ వేచిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందని విమర్శించారు. సిపిఎస్ విధానంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులంతా డిసెంబర్ 10న జరిగే చల్లో విజయవాడ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చట్టాలపై మహిళలు, విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఠాగూర్ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థినీ విద్యార్థులకు నేటి సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు బి అయ్యప్ప ఫోక్సో చట్టం, మహిళా చట్టం, సైబర్ నేరాలు సమాచార హక్కు చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వివరించారు. మహిళల్లో అనేక రకాల గైనిక్ సమస్యలు, ఆహార లోపం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి వాటి నివారణకు అనేక సలహాలను మహిళా వైద్యురాలు జాస్తి ప్రత్యూష వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే రమాదేవి, వై.ధనలక్ష్మి, డి రమేష్, కె.రాంబాబు, కుమార్ పాల్గొన్నారు. అలాగే సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో నేటి సమాజంలో స్త్రీ పాత్ర అంశంపై చర్చా పోటీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి, తరుణీ తరంగాలు బాధ్యులు ఆర్.ఉషా, గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, శారదా కాలేజ్ లెక్చరర్ ఎం.హరిణి, రికార్డ్ అసిస్టెంట్ కె.కె.ప్రణీత, సమ్మర్ క్యాంప్ రిసోర్స్ పర్సన్స్ ఆర్. శ్రీ నివాసులు, బి. వినోద్ కుమార్ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ బ్యాంక్ బృందం పర్యటన

ఆసక్తికరమైన ప్రశ్నలు వేశారు. అందులో కూరగాయల పేర్లు, ఆహార అలవాట్లు, వారి చదువులపై అభిప్రాయాలు చర్చించారు. విద్యార్థులు కూడా తన్మయంతో పాల్గొని సరైన సమాధానాలు ఇచ్చారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బందం 1, 2 తరగతుల బోధనా విధానాన్ని, బోధన సామగ్రిని పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు క్రిస్టెల్ (ఆర్థికవేత్త, టాస్క్ టీమ్ లీడర్), కీకో ఇనొయు (దక్షిణ ఆసియా ప్రతినిధి), జుంకో ఒనిషి (లీడ్ సోషియల్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్, హ్యూమన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లీడర్, ఇండియా), డి. హెచ్. సి. అటూరుపనే (లీడ్ ఆర్థికవేత్త), కార్తీక్ పెంటల్ (సీనియర్ ఎడ్యుకేషన్ స్పెషలిస్ట్), ట్రేసీ విలిచ్కోవ్స్కీ, దీపా బాలకష్ణన్ (సీనియర్ పర్యావరణ స్పెషలిస్ట్), తనుజ్ మథూర్ (సీనియర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్), ప్రియాంకా సాహూ (కన్సల్టెంట్), విద్యాశాఖా, సమగ్ర శిక్షా తరపున మన బడి మన భవిష్యత్తు జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం, శామో అడిషనల్ డైరెక్టర్ శ్రీ కె.నాగేశ్వరరావు గారు, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ శ్రీ ఎం.వి.కష్ణారెడ్డి, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండీ దివాన్ రెడ్డి, కష్ణా జిల్లా డీఈవో రామారావు, సత్వా కైవల్య, టీచ్ టూల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

21న ప్రపంచ మత్స్య దినోత్సవం

మత్స్య పారిశ్రామికవేత్తలు, మహిళా మత్స్యకారిణిలు, మత్స్య సహకార సంఘ సభ్యులు మొత్తం 1000 మంది వరకూ హాజరు అవుతారని అయన తెలిపారు. సమావేశంలో మత్స్య శాఖా జేడీలు లాల్ మహ్మద్, వి. వెంకటేశ్వర రావు, డిడి పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to general public that my client did business in the name and style of Vay India Corporation (Pan Masala Business), Seven Hills Arcenuts and Perfumes, Vins Network Solutions Pvt., Ltd, and Kingfisher Corporation of India and in the name of Abhishek Avala during the year from 2017 to 2022 at that time my client was appointed stockiest, distributor, dealer in various places of all over India and this business is mainly operated from Hyderabad Head Office: 4th Floor, Uma Enclave, Road No. 9, Banjara Hills, Hyderabad, T.S. Pin Code 500 034. During that period my client is also appointed Marketing Sales Executives, Collection Executives in his office and they had to handle the different kinds of business customers and executed various agreements and collected cheques and cash. In some states of India our office executives and staff misused the funds of various customers and not reported in the office and also if any debts, disputed transactions and if there is any query pertaining to any business transactions pertaining to the above said companies or to any individual relating to the Firms. If anyone paid the cash or cheques and DD's in favour of Vay India Corporation (Pan Masala Business), Seven Hills Arcenuts and Perfumes, Vins Network Solutions Pvt., Ltd, and Kingfisher Corporation of India and in the name of Abhishek Avala kindly contact below mentioned office address or office legal consultant as mentioned within Thirty (30) days from the date of this public notice, if failed to approach within Thirty (30) days their contracts and agreements shall be treated as null and void and my client's office will not take any responsibility for the same, if whoever accounts are not settled, not received valid consignment stock as on that day. Therefore this Public Notice.

SURAKSHA LEGAL SERVICES,
G V S NAIDU, KOLA SRINIVAS (Advocates)
##11-21-34, NTR Nagar, Pioneer Grammer School, Opposite Street, L.B. Nagar, Hyderabad-500074. Telangana State.
Contact: 9441818888, 9391434356 Email : Surakshalegalindia@gmail.com,kvs250@gmail.com.

IN THE COURT OF THE THIRD ADDL.SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
E.P.NO. 109 /2023
IN
O.S.NO. 508 /2011

Between
Paruchuri Silpa
Represented by her G.P.A.Holder
Paruchuri Sarath Babu
- Decree-Holder/Plaintiff
And
Turumella Rama Krishna
- Judgement Debtor/Defendant

To,
Turumella Rama Krishna,
S/O.Subba Rao,
Hindu, aged about 45years,
Presently residing at Kodurivilla, 5th Floor,
Opp.C.T.O.Office, Near old Check Post,
Vijayawada-7, Krishna District.

Whereas the above Decree-holder has filed petition for execution of the decree in O.S.No.508 of 2011. If you have got any objection you may appear before this Court at 10.30 A.M. on 22-11-2024either in person or through an advocate and file your objections . If you fail to do so, the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court)
P. KRISHNA RAO, Advocate,
Satyanarayanapuram, Vijayawada-11

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో (కృష్ణాజిల్లా)
E.P. No. 28/2023 O.S. No. 59/2020
Between:
పసుపులేటి లక్ష్మీనారాయణ .... డి.హెచ్.ఆర్.
అండ్
1) నాగెళ్ళ జయకుమారి
టు :
2) నాగెళ్ళ హనుమంతరావు, తండ్రి : లేట్ నాగేశ్వరరావు, డోర్ నెం. 434, వి.ఎన్.పురం కాలనీ, కేసరపల్లి, గన్నవరం మండలం, ఎ.పి. ... జె.డి.ఆర్.
పై నెంబరు ఇ.పి.లో 2వ జెడిఆర్‌కు కోర్టుద్వారా ఎన్నిసార్లు ఆర్డర్ 21 రూల్46 నోటీసులు పంపినను ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని పై కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున ఇందుమూలంగా తెలియజేయటమైనది. పై 2వ జెడిఆర్‌కు అక్షేపణలున్న యెడల పై కోర్టువారి ఎదుట ది. 28-11-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టులో 2వ జెడిఆర్ అయిన మీరు గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 28-11-2024
ఎల్.వేణుబాబు, బి.కాం., బి.ఎల్.,
ఎండిఓ ఆఫీసు ఎదురు, గన్నవరం.
సెల్ : 9640698840

GENERAL NOTICE
IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: MANGALAGIRI
I.P No: 31 /2024
BETWEEN :
Panthagani Ramesh, S/o.Dasu, R/o. Atmakuru (Vil), Mangalagiri(Md), Guntur Dist. ....Petitioner
and
1)Kunderla Nagaraju, S/o.Nageswara Rao, Mangalagiri, 2)Batthula Nagendramma Sibiram, Mangalagiri, 3)Ankem Sambasiva Rao, Atmakuru, 4) Komma Maniraju, S/o.Basavaiah, Atmakuru, 5) Mallika Chowdary, Vijayawada, 6)Shaik Sharif, Atmakuru, 7)T.Lakshmi, Mangalagiri, 8)Vinjumuri Poornachandra Rao, Z.P.H.School, Penumaka, 9) Jaladi Prem Chand, Atmakuru, 10)Venkat 11)M.Padamavathi, W/o. Narasimham,Vijayawada, 12)Kaja Venkateswara Rao, Atmakuru. ....Respondents
పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్‌చేయమని కొరుచూ దాఖలుచేసిన పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.22-11-2024**కి వాయిదావేసినారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది :22.11.2024
సిహెచ్. రత్న కిషోర్, పిటీషనరు తరపు అడ్వకేట్, మంగళగిరి, సెల్:8247886914

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, తెనాలి వారి కోర్టులో
I.A. No. 383/2023 in O.S. No. 37/2018
బిట్వీన్ :
గొల్లపూడి సత్య కామేశ్వరి .... పిటీషనర్ / వాది
ఎదిరి
పతం వీర రాఘవయ్య (డైడ్) అండ్ 2 అదర్స్
.... రెస్పాండెంట్లు
టు,
3వ రెస్పాండెంటు : రెడ్రౌతు నాగమణి, భర్త : శ్రీనివాసరావు, వయస్సు 44 సం॥లు, హిందువు, గృహిణి, నిర్మల కాన్వెంట్ ఎదురు, ఎన్‌టిఆర్ సర్కిల్, పటమట, విజయవాడ- 520010.
పై నెంబరు డిక్లరేసన్ దావాలోని I.A. No. 383/2023 లో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా కోర్టు నోటీసులు ఇవ్వడమైనది. సదరు కోర్టు నోటీసుల ప్రకారం ది. 5-12-2024 తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల పై నెంబరు దావాలోని I.A. No. 383/2023 మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 5-12-2024
తాడిబోయిన శ్రీనివాసరావు,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ నెం : 98483 63744.

పారిశుధ్యంపై అవగాహన ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం బందరు మండలం చిన్నాపురంలో ఎంపీపీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి మరుగుదొడ్లకు రంగులు వేయడం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీ కలెక్టర్ ప్రారంభించారు.మరుగు దోడ్లు వాడదాం-పరిసరాలు పరిరక్షిద్దాం, మరుగుదొడ్లు వాడదాం- ఆరోగ్యాన్ని రక్షించుకుందాం, అంటూ విద్యార్థులు నినాదాలతో గ్రామంలో ర్యాలీగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తగినంత పారిశుధ్యం లేకపోవడం వల్ల బిలియన్ల మంది ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తేవడానికి ప్రపంచ టాయిలెట్ దినోత్సవం దోహదం చేస్తుందని, సురక్షితమైన మరియు

పాఠశాలలో రంగులు వేస్తున్న కలెక్టర్ బాలాజీ

అందుబాటులో ఉండే టాయిలెట్ సౌకర్యాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి 2013 నుండి ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం ప్రతి ఏటా జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం థీమ్ 'టాయిలెట్స్ ఏ ప్లేస్ ఫర్ పీస్' అన్నారు. జిల్లాలో ఈ నెల 19 నుండి మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10 వరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు పత్రాలు అందించడం, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులు తదితర ప్రభుత్వ సంస్థల్లో టాయిలెట్స్ వాటికి వాటర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవడం, టాయిలెట్స్ ఉత్తమ నిర్వహణకు బెస్ట్ టాయిలెట్స్ గుర్తించి అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ మరియు స్వచ్ఛ ఆంధ్ర పారిశుధ్యం మెరుగుపరచడానికి బహిరంగ మలవిసర్జన నిర్మూలించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగిత వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గోపాలరావు, జిల్లా పరిషత్ సీఈవో కన్నమ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా కోఆర్డినేటర్ పురుషోత్తం, డి ఈ నటరాజ్, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్‌సింగ్, ఎంఈఓ దుర్గాప్రసాద్, తాసిల్దారు మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఆర్టీసీ మచిలీపట్నం డిపో నుండి ప్రముఖ శైవ క్షేత్రాలకు, పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు మచిలీపట్నం డిపో మేనేజర్ టి పెద్దిరాజు తెలిపారు. ప్రతి శని, ఆదివారాల్లో పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలను ఒకేరోజు దర్శించుకునే విధముగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 23 శనివారం రాత్రి, 24 ఆదివారం రాత్రి 12.30 గంటలకు మచిలీపట్నం డిపో నుండి పంచారామాలకు బస్సు బయలుదేరతాయన్నారు. ఒక్కొక్కరికి ఛార్జి రూ.1200 నిర్ణయించడమైనదని, ఈ పంచారామాలు బస్సులకు రిజర్వేషన్ ఓపెన్ చేయడమైనదని తెలిపారు. శనివారం 23వ తేదీ తెల్లవారుఝామున 4 గంటల ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి క్షేత్రమైన వాడపల్లికి మూడు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి శ్రీశైలం వరకు అల్ట్రా డీలక్స్ స్పెషల్ బస్సు నడుపుతున్నట్లు చెప్పారు. వివరాలకు 9959235462, 9618480995 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మాలమహానాడు అధ్యక్షునిగా అనిల్

ప్రజాశక్తి-గుడివాడ: పి.వి.రావు మాల మహానాడు పట్టణాధ్యక్షుడిగా తొంటేపూడి అనిల్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పొంగులేటి జయరాజు తెలిపారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా తొంటేపూడి అనిల్, మెండా మధుబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పొంగులేటి మట్లాడుతూ నూతన కమిటీ మాలల ఐక్యతతో వర్గీకరణను వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం, స్థానిక రాజేంద్రనగర్‌లోని గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 6వ రోజు మంగళవారం పలు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ అధికార్లు బీరం వెంకటరమణ, పి.శాంతి, సభ్యులు డిఆర్‌బి ప్రసాద్, అవిర్నేని వెంకటేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
గుడ్లవల్లేరు: స్థానిక గ్రేడ్-2 శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ పీడీ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలను

నిర్వహించారు. విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు గ్రంథాలయ అధికారిని టి.వాణి తెలిపారు.
కంకిపాడు: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కంకిపాడు శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖను, వక్తృత్వ, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఏ.పుష్ప, ఎస్.కె మదర్‌బి, గ్రంథాలయ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

యుపిపిఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో అర్హత గల బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు యుపిపిఎస్‌సి, సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారత అధికారి జి.రమేష్ తెలిపారు. శిక్షణ కోసం విద్యార్థులకు ప్రత్యేకమైన ఎపి. స్టడీ సర్కిల్ ను విజయవాడ గొల్లపూడిలో గల బి.సి. భవన్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపికైన 100 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు శిక్షణ ప్రాంగణంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమ దరఖాస్తుతో పాటు పుట్టిన తేది, పదో తరగతి మార్కుల జాబితా, విద్యార్హత వివరాలు, కుల ధ్రువీకరణ పత్రం, చిరునామాతో అన్ని పత్రాలు రెండు కాపీలు, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తుకు జత చేసి ఈ నెల 24వ తేదీలోపు దరఖాస్తులను సంబంధిత జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయం మచిలీపట్నంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 27న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుందన్నారు.

శ్రీనివాసరావుకు నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా అధ్యక్షులు ఈ.ప్రేమ్‌కుమార్ తండ్రి ఈదుల శ్రీనివాసరావు అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. మంగళవారం భౌతికకాయాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం, ఉపాధ్యక్షుడు సలీమ్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శివనాగేంద్రం, పట్టణ కార్యదర్శి బి.రాజేష్ సందర్శించి నివాళులర్పించారు.

తోట్లవల్లూరు కార్యదర్శిగా రవికుమార్

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రవికుమార్‌ను నియమించినట్లు ఎంపీడీవో రవికాంత్ మంగళవారం తెలిపారు. దేవరపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రవికుమార్‌ను తోట్లవల్లూరు గ్రామపంచాయతీకి పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. బద్రిరాజుపాలెం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న ప్రసాదరావును పాములలంక గ్రామ పంచాయతీకి కేటాయించినట్లు తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి రూ.45 లక్షలు మంజూరు

బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని వల్లూరుపాలెం, బొడ్డపాడు, చినపులిపాక గ్రామాలలో రోడ్ల మరమ్మతు కోసం ప్రభుత్వం నుండి రూ.45 లక్షలు మంజూరైనట్లు బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ తెలిపారు. కంకిపాడు లాకు రోడ్డు నుండి వల్లూరుపాలెం గ్రామం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు పెద్దపెద్ద గోతులు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్న దృష్ట్యా బొడ్డపాడు, చిన్నపులిపాక, వల్లూరు పాలెం, కంకిపాడు నాలుగు గ్రామాల ప్రజల ఉపయోగం కోసం రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.40 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. బొడ్డపాడు గ్రామం నుండి పెదఓగిరాల వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డు ప్యాచ్ వర్క్ నిమిత్తం రూ.5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరు కావటానికి సహకరించిన ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వర్ల కుమార్‌రాజాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఫాదర్ నిరాకల్‌కు సత్కారం

ప్రజాశక్తి,-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఆర్‌సిఎం చర్చి విచారణకర్త మాథ్యూ నిరాకల్ గురుపట్టాభిషేకం పొంది 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆయనకు అభినందన సభను మంగళవారం సంఘ పెద్దలు, తోటి విచారణ కర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల విశ్వాసులు ఫాదర్‌తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆయనను పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు బండి సతీష్‌బాబు, పారా చార్లెస్, దోమతోటి నాగరాజు, చప్పిడి ప్రేమ్ కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

సూర్యఘర్ పథకంపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి: సౌరవిద్యుత్ వాడకం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలనీ, ఇందుకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వారిని చైతన్యపరచాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం.సత్యానందం అన్నారు. చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో ఉయ్యూరు డివిజన్ జేఎల్‌ఎంలకు సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ సౌర విద్యుత్ వాడటం వల్ల సౌర పలకలు అమరిక ఖర్చుపై ప్రభుత్వ రాయితీ పొందవచ్చని, విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం వల్ల కలిగే లాభాలను విద్యుత్ వినియోగదారులకు వివరించి వారిని సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి గ్రామాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి గ్రామంగా తీర్చిదిద్దే క్రమంలో తాము నాటిన మొక్కలను విద్యుత్ శాఖ సిబ్బంది నరికివేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఉయ్యూరు ఈఈ డి.కృష్ణానాయక్, కష్ణా ఏవో(ఫైనాన్స్) బి.వెంకటేశ్వరరావు, చల్లపల్లి ఏడీఈ పులి శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఆవిష్కరించారు.

దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదం

కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): క్రీడలు మనిషి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం అని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అరుణ సారిక అన్నారు. కృష్ణా జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2024ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు టీమ్ వర్క్, మానవత్వం, సోదర భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మాట్లాడుతూ రెండు రోజులు జరిగే వ్యక్తిగత, జట్టు విభాగాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ మొదలైన ఆటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ అంటేనే 365 రోజులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తూ విధులు నిర్వహించడమని, అటువంటి పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని దూరంగా ఉంచి, మానసిక ఉల్లాసం, ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. ఒక వ్యక్తిని మంచి క్రమశిక్షణ కారుడిగా తీర్చిదిద్దేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు.క్రీడల్లో గెలుపు,

ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) వి.వి.నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ, బందరు డిఎస్‌పి ఎం.డి.అబ్దుల్ సుభాన్, అవనిగడ్డ డిఎస్‌పి పి.మురళీధర్, ఎఆర్ డిఎస్‌పి కె.వెంకటేశ్వరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కోరుతూ గురుకుల టీచర్ల నిరసన

నిరసనలో మాట్లాడుతున్న ఎన్.సునీత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థల్లో గానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ ధర్నా చౌక్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నేత స్టేట్ జనరల్ సెక్రెటరీ జె.మల్లిఖార్జున నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరీ ఎన్.సునీత మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీచాలనీ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామన్నారు. అయినా పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్సోర్సింగ్ టీచర్లను మినహాయించి చాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని అన్నారు. 2022 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను పరిష్కరించాలని పలుసార్లు విన్నవించుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు. యూనియన్ నేతలు యన్.పరమేష్, ఎం.విజ య్ కుమార్ నాయక్, జి.బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహాదారులు, పలువురు గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

అపార్‌సేవల పనితీరు పరిశీలిస్తున్న సర్పంచ్

అపార్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గంపలగూడెం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల సద్వినియోగానికి అపార్ సేవలు అత్యంత కీలకంగా మారాయని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సచివాలయం వద్ద జరుగుతున్న సేవలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు సాధారణ ప్రజలు వివిధ మార్పు చేర్పులకు తిరుగుతున్నారని, అటువంటి వారి పనులు సకాలంలో పూర్తి చేయాలని డిఎలను ఆదేశించారు. కార్యక్రమంలో ఇఒ అండ్ పిఆర్‌డి డి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న క్లాప్ ఆటో కార్మికులు

క్లాప్ ఆటో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : క్లాప్ ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగినగర్ ఎక్సెల్ చెత్త ఫ్యాక్టరీ వద్ద క్లాప్ ఆటో కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం వాళ్ళ డ్యూటీలకు వెళ్లారు. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో క్లాప్ ఆటో యూనియన్ కార్యదర్శి శివ మాట్లాడుతూ కార్మికుల జీతాలు రూ.2,45,000 లు పెంచాలని ఇచ్చే జీతాలను ఒకటో తారీక నుండి పదో తేదీ లోపు ఇవ్వాలని లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో భాగంగా ఇస్తానన్న ఐడి కార్డులు పే స్లిప్పులు ఇస్తానని హామీ ఇచ్చి 15 రోజులుపైన అవుతున్న యాజమాన్యం స్పందించకపోవడం కార్మికులను అవమానించట్టేనని అన్నారు. గత నెల జీతం 15వ తేదీ లోపు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వకుండా కార్మికులను నిర్లక్ష్యం చేశారన్నారు. పెండింగ్లో ఉన్న బకాయి జీతాన్ని ఇవ్వాలని హామీ ఇచ్చిన విధంగా ఐడి కార్డులు పే స్లిప్పులు వెంటనే ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ బకాయిలను కూడా వెంటనే కట్టాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కూడా చేపడతామని అన్నారు. ప్రభుత్వం కూడా వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో యూనియన్ బాధ్యులు రామరాజు రుద్ర తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు పాల ధర పెంపు

సమావేశానికి హాజరైన పాలకవర్గ సభ్యులు

ప్రజాశక్తి - తిరువూరు : రైతు పక్షపాతిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్, మరోసారి పాడి రైతులకు పాల ధర పెంచి మరింత తోడ్పాటును అందిస్తుందని యూనియన్ జిల్లా పాలకవర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు, నెక్కళ్లపు వాణిశ్రీ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం పాల శీతల కేంద్రంలో యూనియన్ ట్రస్టు సభ్యుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల సేకరణ ధరను లీటరుకు 10 శాతం వెన్న ఉన్న పాల ఫ్యాట్‌కు కిలో రూ.20కు పెంచి, కిలో ఫ్యాట్‌కు రూ.820, ఆవు పాలు టోటల్ సాలిడ్స్‌కి రూ.10 పెంచి కిలో రూ.285గా నిర్ణయించినట్లు చెప్పారు. పెంచిన ధరలు డిసెంబర్ ఒకటో తేదీ నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ పెంచిన పాల సేకరణ ధర, బోనస్‌తో కలిపి పాల ఉత్పత్తిదారుల సంఘం పాడి రైతులకు కేజీ ఫ్యాట్‌కు రూ. 902 చొప్పున కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లించబోతుందన్నారు. ఇది దేశంలోనే పాడి రైతులకు చెల్లిస్తున్న అత్యధిక ధరన్నారు. పాడి రైతులకు 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను రెండవ విడత బోనస్ (ఆగస్టు -24 నుండి నవంబర్–24 వరకు) 10శాతం కింద సుమారు రూ.12 కోట్లు పాడి రైతులకు డిసెంబర్‌లో చెల్లిస్తామని ప్రకటించారు. కృష్ణా మిల్క్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత కృషి చేస్తుందని తెలిపారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో రూ.1300 కోట్లు టర్నోవర్ లక్ష్యంగా ముందుకు సాగుతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పల్నాటి సత్యనారాయణ, ముక్కమాల విజయలక్ష్మి, మేనేజర్ టి.సాంబశివమూర్తి, సొసైటీల అధ్యక్షులు గద్దె రంగారావు, సూరయ్య, వెంకటేశ్వరరావు, సుశీల, శ్రీనివాసరావు, వెంకటరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాభికి పలువురు అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన కొమ్మారెడ్డి పట్టాభిని టిడిపి నాయకులు కళ్ళే నాగేశ్వరరావు, టిడిపి మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, ఎంఎల్‌ఎ, ఎంపి లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తల్ల ప్రసాద్ సుబ్బారావు మంగళవారం కలిసి అభినందించారు. పట్టాభిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

పేదలకు ప్రేమవిందు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నరుకుళ్ళపాడు గ్రామ పంచాయతీ శివారు ఓబులాపురం గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు నూనె రోశిరెడ్డి జ్ఞాపకార్థం పేదలకు ప్రేమవిందు ఏర్పాటు చేశారు. రోశిరెడ్డి కుమారుడు నరుకుళ్ళపాడు గ్రామ సర్పంచి నూనె అప్పిరెడ్డి కుటుంబం ద్వారా మంగళవారం రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కార్యాలయంలో ఈ ప్రేమవిందు ఏర్పాటు చేశారు.

15వ వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ఐవి రమణ బాబు

నందిగామ కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - నందిగామ : కుక్కల బెడద ఎక్కువగా ఉందని, పారిశుధ్య సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని కమిషనర్ రమణబాబుకు ప్రజలు విన్నవించుకున్నారు. నందిగామ పట్టణ పరిధిలో 15వ వార్డులో కమిషనర్ రమణ బాబు మంగళవారం పర్యటించారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డులో నుంచి మంచి నీటి సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వార్డులో మంచినీటిని సరఫరా చేసే పైపు లేకపుతుందని, సత్వరమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రికల్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని వాటిని సరిచేయాలని సూచించారు. 15వ వార్డులో గల అంగన్వాడీ సెంటర్లను కమిషనర్ తనిఖీ చేసి అంగన్వాడీ సెంటర్లలో గల రికార్డులను తనిఖీ చేశారు. సదరు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే నిమిత్తం ఆర్థిక పరమైన అంశాలను ఉన్నతాధికారులకు పంపిన తరువాత అనుమతి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ పర్యటనలో వార్డు ఇన్చార్జి సభ్యులు, వార్డు కౌన్సిలర్ ఓర్సు లక్ష్మి జ్వాలా, మనబోతుల శ్రీరామ, మనబోతుల శ్రీను, పురపాలకసంఘ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆశా వర్కర్స్ , అంగన్వాడీ వర్కర్స్ , మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని పాలేటి ఒడ్డున గల శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణానికి యాత్రికులు నీలిశెట్టి సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులకు రూ.2 లక్షలు విరాళంగా అందచేశారు.

వారోత్సవాల్లో భాగంగా

గ్రంథాలయాల్లో జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా కొండపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెరస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై, కొంత మంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎమ్.లక్ష్మి సుహాసిని మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను వారు అభినందించారు. వారి చేతులమీదుగా మొదటి బహుమతి విజేత కె.స్నేహశ్రీ, రెండో బహుమతి బి.యస్విని, మూడో బహుమతి టి.అశ్విత విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డి.నరసింహారావు, జి.రజని, ఎ.అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో మంగళవారం జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థినులకు మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీ నిర్వహించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాహితీ కార్యక్రమంలో భాగంగా కవి, ఉపాధ్యాయులు అద్దంకి సుధాకర్ గురజాడ అప్పారావు సాహిత్యం ఒక పరిశీలన అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా సుధాకర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల బ్రహ్మయ్య, విల్సన్ బాబు, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, శ్యామల, మల్లిక, రమేష్, సత్యవతి, రాము, విద్యార్థులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గంపలగూడెం, పెనుగొలను శాఖలలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించినట్లు శ్రీలత, నాగేశ్వరరావు తెలిపారు. రూప్సీ లక్ష్మీబాయి, భారత మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పెనుగొలనులో పలువురు పాల్గొని జీవిత చరిత్రను వివరించారు. గంపల గూడెంలో విద్యార్థులకు ఇందిరాగాంధీ, రూప్సీ లక్ష్మీబాయిల జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **మైలవరం :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయసుధ, గ్రంథాలయ సిబ్బంది ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో 50 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. విజేతలకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా బహుమతులు అందజేస్తామని సుధ తెలిపారు.

జగ్గయ్యపేటలో నిర్వహించిన ముగ్గుల పోటీలు

ఇబ్రహీంపట్నం పాఠశాలలో నిర్వహించిన వారోత్సవాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గంపలగూడెంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలు

మైలవరంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు

అద్దె భవనాలు... అరకొర వసతులు

గుడ్లవల్లేరు తొమ్మిదో సెంటర్ అంగన్‌వాడీ భవనం

అంగన్‌వాడీ కేంద్రాలను పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

అంగన్‌వాడీ కేంద్రాలు సమస్యలు సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించకపోవడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. గుడ్లవల్లేరు మండలంలో మొత్తం 65 అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వాటిల్లో 13 కేంద్రాలు అద్దె భవనాల్లో, 6 కేంద్రాలు పాఠశాలల భవనాల్లో నిర్వహిస్తున్నారు. వసతులు లేని ఇరుకైన గదుల్లో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. ఈ కేంద్రాల ద్వారా ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవించి శిశువుకు ఐదు సంవత్సరాలు వచ్చే వరకు తల్లికి, బిడ్డకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రీ స్కూల్ నిర్వహణ కూడా అంగన్వాడీ కేంద్రంలో అందిస్తారు. 40 సంవత్సరాలు గడిచినా నేటికీ చాలా చోట్ల సొంత భవనాలు లేక చాలీచాలని అద్దె గదుల్లో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ జరుగుతుంది. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాలకు అవసరమైన గాలి వెలుతురు సరిగా లేక ఇరుకైన గదుల్లో ఉండటం, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు లేకపోవడంతో చిన్నారులతో పాటు కార్యకర్తలు, తల్లులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కవుతరం సెక్టార్ పరిధిలో కవుతరం 2 అంగన్వాడి కేంద్రం సిబిసిఎంసి పాఠశాలలో, బలరాంపురం అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాలలో, వేమవరం అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాలలో, గుడ్లవల్లేరులో 4, 9, 10 సెంటర్ల అంగన్వాడీ కేంద్రాలు అద్దె గదుల్లో నిర్వహణ కొనసాగుతున్నాయి. అలాగే తాడిచర్ల, విన్నకోట గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలు అద్దె గదులు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు రావాల్సిన టిఎ, డిఎ, నెలసరి జీతాలు, కూరగాయల బిల్లులు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి భవనాలకు స్థలాలు కేటాయించి సొంత భవనాలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

కవుతరం అంగన్‌వాడీ కేంద్రం

ప్రభుత్వమే ధాన్యం కొనాలి : సిపిఎం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వమే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు నష్టం జరగకుండా నివారించాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్ చేశారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వరి కోతలు ప్రారంభమయ్యాయని, వరుసగా వస్తున్న తుపాను హెచ్చరికల కారణంగా రైతాంగం ఎంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. యంత్రాల ద్వారా వరి కోస్తున్నారని, ప్రభుత్వం కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా పూర్తి స్థాయిలో సన్నాహాలు చేయనందున ధాన్యం కొనుగోళ్లు జరగడంలేదని పేర్కొన్నారు. దీనిని ఆసరాగా తీసుకొని దళారులు రైతుల నుండి బస్తాకు రూ.200 తక్కువకి కొంటున్నారని, రైతులు గత్యంతరం లేక వారికే అమ్మి నష్టపోతునాన్రి తెలిపారు. ఈ సీజన్ ప్రారంభం నుండి అకాల వర్షాలు, వరదలు కారణంగా నష్టపోయి ఉన్న రైతాంగానికి ఇది మరింత నష్టం కలిగిస్తుందని, కనుక ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసి నూర్చిన ధాన్యాన్నంతా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

255 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని ప్రతి పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్లజోళ్లు అందిస్తున్న దాతలను గుడ్లవలేరు ఎస్సై సత్యనారాయణ అభినందించారు. మండలంలోని విన్నకోట, చంద్రాల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలను మంగళవారం నిర్వహించారు. లయన్ డాక్టర్ నర్రా గంగాధర్ రావు, నర్రా నిర్మల కుమారి దంపతుల ఆర్థిక వితరణతో 255 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్ సభ్యులుమెరుగు పెరుమల్లు, అటుసుమిల్లి రామ్మోహన్ రావు ఉపాధ్యాయులు రత్నం, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లాడ్జిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని హనుమాన్ జంక్షన్ పోలీసులు మంగళ వారం అరెస్ట్ చేశారు. పోలీసులు వారి వద్ద నుండి రూ.15,800 స్వాధీనం చేసుకున్నారు.

పని వేళలు పెంచొద్దు : ఫ్యాప్టో

ప్రజాశక్తి గన్నవరం: స్థానిక గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో మంగళ వారం ఆందోళన నిర్వహించారు. ఫ్యాప్టో నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో పాఠశాల పని వేళలు పెంచడానికి పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టడం మానవ మేధస్సును చిదిమి వేసే ప్రక్రియ అన్నారు. పాఠశాలలో పనివేళలో మార్పు చేస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులనుతక్షణమే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రావెళ్ల ఆనంద్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గన్నవరం మండల వ్యవసాయ అధికారిని వై.రజని వరి పొలాలను సందర్శించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, రైతులు ధాన్యం వాటిలో అమ్మాలని చెప్పారు. ధాన్యం తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం సాధారణ రకం (కామన్) 100 కిలోలకు రూ. 2300, 75 కిలోల బస్తా రూ.1725, అలాగే గ్రేడ్ ఎ 100 కిలోకు రూ.2320, 75 కిలోల బస్తాకు రూ.1740 నిర్ణయించినట్లు తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : టూటౌన్ సిఐ నాగప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కెటిఆర్ మహిళా కళాశాల, ఇతర స్కూల్స్ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా టూటౌన్ ఎస్ఐ జాస్మిన్ మాట్లాడుతూ విద్యార్థులు తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలను తెలిపారు. ఎవరైనా అసభ్యకరంగా, అనైతికంగా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే శక్తి టీమ్‌కు తెలియజేయాలన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఆకతాయి చర్యలను కట్టడి చేసేందుకు శక్తి టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. డయల్ నెంబర్ 112కు ఏదైనా ఫిర్యాదును చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టిమ్ సభ్యులు గూడపాటి స్వర్ణలత, స్వాతి, కెటిఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.సుష్మ, సెక్రటరీ నిర్మల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **మోపిదేవి:** సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలు అరికట్టడానికి అందుబాటులో ఉన్న చట్టాలను ఉపయోగించుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మోపిదేవి గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళల సంరక్షణ పై అవగాహన సదస్సు జరిగింది గ్రంథాలయ అధికారి కైతే పల్లె సుధీర్ కుమార్ పర్యవేక్షించగా మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ఫోన్లో యాప్ల ద్వారా ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేయడం జాతియరహదారులపై సమస్యలు ఎదురైనప్పుడు కూడా ఎస్ ఓ ఎస్ బోర్డులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.

135 మందితో లక్ష్మీ గణపతి హోమం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో మంగళవారం నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమంలో 135 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం హోమ గుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీలక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు) తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- సిపిఎం గన్నవరం మండల మహాసభ తీర్మానం
- నూతన కార్యదర్శిగా మళ్లీ ఆంజనేయులు

ప్రజాశక్తి-గన్నవరం: సిపిఎం గన్నవరం మండల ఎనిమిదో మహాసభ సూరంపల్లి గ్రామంలో మల్లంపాటి సీతారామయ్య ఆవరణలో మంగళవారం జరిగింది. సభకు తాతాబ్బాయ్, బడుగు బాలమ్మ అధ్యక్షత వహించారు. తొలుత సూరంపల్లి రాళ్లకట్ట సెంటర్లో సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకులు ఎస్.బుజ్జి ఎగురవేశారు. జాతీయ నేత సీతారాం ఏచూరి, నాయకులు మల్లంపాటి సీతారామయ్య చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళుల అర్పించారు.ఈ సందర్భంగా మండల కమిటీని ఎనుకున్నారు. సిపిఎం గన్నవరం మండలం కార్యదర్శిగా మల్లంపల్లి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా అనుమోలు వెంకటేశ్వరరావు, కైలే ఏసుదాసు, కళ్లం రాంబాబు, కళ్లం సరస్వతి, మల్లంపల్లి జయమ్మ, బెజవాడ తాతబ్బాయి, రమేష్, ఎన్. శ్రీనివాసరావు, బడుగు మరియదాసు, మోటమర్రి నాగ బ్రహ్మాచారి, కొలుసు శ్రీమన్నారాయణ, కళ్లం వెంకటేశ్వరరావు, సూరగాని సాంబశివరావు ఎన్నికయ్యారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ప్రతి గింజ కొనుగోలు చేయాలని, రేషన్ డిపోల ద్వారా సరుకులు అందించాలని, మద్యం, బెల్ట్ షాపులు నియంత్రించాలని, గన్నవరంలో చెత్త డంపింగ్‌కు స్థలం కేటాయించాలని, ముస్తాబాద్‌లో కొండగట్టుపై ఇల్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, గొల్లనపల్లిలో బి ఫారం పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపించాలని, మండలంలో అసైన్డ్ భూములు ఇచ్చిన వారికి అమ్ముకునే హక్కు కల్పించాలని, దావాజీగూడెం పరిధిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇళ్ల స్థలాలు కేటాయించిన పేదలకు ఇల్లు కట్టుకునేందుకు తక్షణమే నిధులు కేటాయించాలని,

స్థలాల్లో మౌలిక వసతులు కల్పించాలని మహాసభ తీర్మానించింది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం కంటే మంచి సరుకులు తక్కువ ధరలకు ప్రజలకు అందించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేషన్ డిపోల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గమన్నారు. దీనిని ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో మూల్యం చెల్లించుకో తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం: నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'మత్తు వదిలితేనే భవిష్యత్తు' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జి రాజశెట్టి, ఎం.కిరణ్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి బాటలో నడవాలని, చెడు అలవాట్లకు లోను కాకూడదన్నారు. మత్తు పదార్థాలు సేవించించడం వలన భవిష్యత్తు అంధకారం అవుతుందని, వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారన్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీనిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమాదేవి, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి విజయరాణి, గన్నవరం మహిళా సంరక్షణ కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు

యుటిఎఫ్ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : యుటిఎఫ్ జిల్లా మహాసభ జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల కార్యకర్తలు కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 24న విజయవాడలోని ఎంబివికెలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎ.మురళీకృష్ణ, విస్సంపల్లి రవి, కైలా చైతన్య, కస్తూరి లలిత, అనురాధ, రాంబాబు, ప్రసాద్, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో పారిశుధ్య సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

మైలవరంలో పంచాయతీ సిబ్బందిని సన్మానించిన ఎంపిడిఒ, సర్పంచ్

పారిశుధ్య సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - మైలవరం : వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మంగళవారం పంచాయతీలోని పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పి.అనురాధ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని చెత్తాచెదారాన్ని పంచాయతీ సిబ్బంది శుభ్రపరుస్తున్నారని వారి పనికి విలువ కట్టలేమని అన్నారు. అనంతరం మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజు భార్గవి, మైలవరం కార్యదర్శి రఫీ, సానిటరీ ఇన్స్పెక్టర్, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** గుంటుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచ్ భూక్య కవిత అధ్యక్షతన పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండలం అభివృద్ధి అధికారి సునీత శర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సరిత, పిఆర్అండ్ఆర్‌డి మనోజ్, గుంటుపల్లి ఇఒ మునేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల పనివేళలు మార్చొద్దు

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్రంలో పాఠశాలల పని వేళలను పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని పిఆర్‌టియు మైలవరం మండల శాఖ అధ్యక్షులు పి.గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. పిఆర్‌టియు మండల శాఖ అత్యవసర సమావేశం మంగళవారం ఆ సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే పాఠశాలలను కొనసాగించాలని, విద్యార్థులకు ఆటలాడేందుకు టైం కూడా ఉంటుందని, సకాలంలో ఇళ్లకు చేరుకుంటారని అన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతి మహోత్సవం సందర్భంగా నందిగామ దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో టిడిపి సీనియర్ నాయకులు ఏపూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో హాస్పటల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన అధ్యక్షులుగా నియమితులైన ఏపూరి నాగేశ్వరావును సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు.

షాపుల్లో లేబర్ ఆఫీసర్ తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ కమిషన్ ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ వారి ఉత్తర్వుల ప్రకారం, నందిగామ పట్టణ షాపుల్లో బాల కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్నారని ప్రతి ఒక్క షాపులో తనిఖీలు నిర్వహించారు. షాపు యజమానులకు 18 సంవత్సరాల వయసులోపు పిల్లలతో వెట్టి చాకిరీ చేయిస్తే ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.20వేలు జరిమానా విధించనున్నట్లు విజయవాడ డివిజన్ అసిస్టెంట్ లేబరు అధికారి కె.రాజకుమారి, నందిగామ అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ ఆఫీసర్ రాజేంద్ర పౌలు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాణి, నందిగామ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, న్యాయవాదులు ఎస్‌కె.ఆజాద్, నూతక్కి తారా సింగ్, తుళ్ళూరి విశ్వేశ్వరరావు, షాప్ యజమానులకు చట్ట పరమైన సూచనలు తెలియజేశారు.

26న ప్రజా వ్యతిరేక విధానాలపై ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై విజయవాడలో 26న ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. ధర్నాచౌక్‌లో నిర్వహిస్తున్న ఈ ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్‌లో సమావేశం నిర్వహించారు. ప్రజలకు తిండి పెట్టేది రైతాంగం అని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లను అనుకూలంగా పదేళ్లలో రూ.19.28 లక్షల కోట్ల రుణమాఫీ పన్ను రాయితీ ప్రోత్సాహకాల పేరుతో ప్రజాధనాన్ని దోచిపెట్టిందని విమర్శించారు. గత పది సంవత్సరాల నుంచి కనీస వేతనం ఏమాత్రం పెంచలేదు కానీ అధిక ధరలు అనేక రెట్లు పెరిగాయని విమర్శించారు. సుప్రీంకోర్టు చెప్పిన స్కీమ్ వర్కర్లైన అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం తదితర కార్మికులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, మండల అధ్యక్షులు కె.వాసుదేవన్, ఉపాధ్యక్షులు ఇ.కొండలరావు, సహాయ కార్యదర్శి గోపీకృష్ణ కమిటీ సభ్యులు వీరయ్య, రాజేష్, రాజేశ్వరి, సూరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించిన ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, మహేష్

ధర్నా జయప్రదం కోరుతూ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 26న నందిగామ ఆర్‌డిఒ కేంద్రం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు పిలుపునిచ్చారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మంగళవారం రైతులు, కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చనుమోలు సైదులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ కుల, మత, ప్రాంతీయ, ఆర్థిక స్తోమతలతో నిమిత్తం లేకుండా స్వాతంత్ర్య ఫలాలు అందాలని, దేశ సహజ వనరులు, సంపద ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కృష్ణ, రామనాథం, భాస్కర్ రావు, శ్రీను, చల్లా శ్రీను, రామకృష్ణ, కఠారపు గోపాల్ పాల్గొన్నారు.

కరపత్రాలతో రైతులు, కార్మికులు

రైతులను ఆదుకోవాలి : ఎంఎల్‌ఎ సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : న వేద్రాది ఎత్తిపోతల పథకం మరమ్మతులకు తగిన నిధులు మంజూరు చేయాలని వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ విప్, నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య కోరారు. వెలగపూడిలో మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో రైతుల సమస్యలపై పలు విషయాలను చర్చించారు. 20 వేల ఎకరాల ఆయకట్టు ఉన్న నందిగామ ప్రాంతానికి చెందిన వేద్రాది ఎత్తిపోతల పథకం కూడా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఈ ఎత్తిపోతల పథకం పూర్తిగా మూతపడిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సహకారంతో ఆ స్కీం మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయన్నారు. వరదల కారణంగా నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలు మునేరు వరద వల్ల నష్టపోయాయన్నారు. దీని కారణంగా చిన్న చిన్న ఎత్తిపోతల పథకాలు స్కీమ్‌లు నష్టపోయాయన్నారు.

పేటను పర్యాటక కేంద్రంగా చేయాలి

మంత్రిని కోరిన ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా చేయాలని మంగళవారం పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కలిసి వివరించారు. జగ్గయ్యపేట ధనంబోర్డు బౌద్ధ స్థూపం అభివృద్ధి కోసం ధనం బోర్డు మీద చేపట్టవలసిన పనుల గురించి మాట్లాడారు. బౌద్ధ స్థూపం, అక్కడ మిగిలి ఉన్న శిథిల శిల్పాలు, శిలాఫలకాలు వాటి చుట్టూ ప్రహరీ, గేటు ఏర్పాటు చేయాలన్నారు. బౌద్ధ స్థూపం చుట్టూ ఒక ఉద్యానవనం ఏర్పాటు చేయాలని కోరారు. గౌతమ బుద్ధుని జీవిత చరిత్రతో పాటు జగ్గయ్యపేట ధనం బోర్డు బౌద్ధ స్థూపం విశేషాలతో కూడిన ఫోటో గ్యాలరీ మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. ధనం బోర్డు బౌద్ధ స్థూపం చేరుకోవడానికి జగ్గయ్యపేట నుండి ఒక అప్రోచ్ రోడ్డు వేయాలని విన్నవించారు. పెద్ద చెరువులో బోటు షికారు ఏర్పాటు చేయాలన్నారు. ఒకప్పుడు చారిత్రాత్మకంగా ఆధ్యాత్మిక ప్రదేశాలుగా వర్ధిల్లిన జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి, గుమ్మడి దుర్రు వగైరా ప్రాంతాలన్నింటినీ ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంత ప్రజలందరికీ, దేశ విదేశాల నుండి బౌద్ధ స్థూపాలను దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులకు స్ఫూర్తినిస్తుందన్నారు. మంత్రిని కలిసినవారిలో రామారావు, బాలాజీ, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - తిరువూరు : దళారుల నుంచి మోసపోకుండా రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారి పి.పద్మ సూచించారు. మండలంలోని ముష్టికుంట్ల, కొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రం టెక్నికల్ అసిస్టెంట్‌లు రైతులకు అందుబాటులో ఉంటూ, ఖరీఫ్ ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కనీస నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్.శ్రీనివాసరావు, పి.మణిదీప్, ముష్టికుంట్ల సొసైటీ సిఇఒ పి.రామ శేష ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్.ఖాదర్ బాబు పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - మైలవరం : కారు ఢీకొనడంతో ఇద్దరు గాయాలపాలైన ఘటన మండలంలోని కొత్తగూడెం జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం కొత్తగూడెం గ్రామానికి చెందిన తమ్మల సుబ్బారావు, కొండపావులూరి రామారావు టివిఎస్ ఎక్సెల్‌పై కొత్తగూడెం నుండి మంగాపురం వెళ్తుండగా మైలవరం నుండి తిరువూరు వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో సుబ్బారావు తీవ్రంగా గాయపడ్డాడు. రామారావుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం సుబ్బారావును మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

21న దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో శ్రీ సత్యమ్మ ఆలయ ప్రాంగణంలో ఈనెల 21వ తేదీ గురువారం కొబ్బరికాయలు, నిమ్మకాయలు, పూజా సామాగ్రి వగైరా, యాత్రికులు సమర్పించిన చీర జాకెట్టు అమ్ముకునే హక్కుకు టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ గెల్లి హరి గోపీనాథ్ బాబు ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా జరిగే టెండర్ కం బహిరంగ వేలంపాటలో ఆసక్తిగలవారు పాల్గొనవచ్చని ఇఒ గోపీనాథ్ బాబు తెలిపారు.

పలువురికి సామినేని పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గుండె సంబంధిత వ్యాధితో విజయవాడలోని వంశీ హార్ట్ కేర్‌లో చికిత్స పొందుతున్న పలువురిని జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మంగళవారం పరామర్శించారు. జగ్గయ్యపేటకు చెందిన డాక్యుమెంట్ రైటర్ మాడపాటి కిశోర్ తల్లిని, చిల్లకల్లు గ్రామానికి చెందిన భూక్యా గోపి తండ్రి శ్రీను, మంగొల్లు గ్రామానికి చెందిన లైఫ్ లైన్ ల్యాబ్ నిర్వాహకులు సత్యనారాయణ తల్లి వెంకాయమ్మను ఆయన పరామర్శించారు. డాక్టర్ వంశీతో మాట్లాడి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

26న ర్యాలీ, సభను జయప్రదం చేయాలి

రౌండ్‌టేబుల్‌లో రైతు, కార్మిక సంఘాల నేతల పిలుపు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న మచిలీపట్నంలో నిర్వహించే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం ఇంగ్లీష్ పాలెంలోని సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి కనీస ఈపిఎస్ పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటియూసీ జిల్లా కన్వీనర్ టి.తాతయ్య, ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దుచేసి, డీజులు, వంటగ్యాస్ వంటి వాటి ధరలను నియంత్రించాలన్నారు. ప్రజా పంపిణీ పథకాన్ని విస్తృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బందరు నియోజకవర్గ కార్యదర్శి ఓఎల్ రావు, గుడివాడ కన్వీనర్ సిహెచ్ సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కే సురేష్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకుల వీరబాబు, కౌలు రైతు సంఘం కార్యదర్శి పంచకర్ల రంగారావు, శీలం నారాయణరావు, సిఐటియు నాయకులు బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్ జయరావు, టి.చంద్రపాల్, ఐఎఫ్టియు న్యూ నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

22న చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఈ నెల 22, 23 తేదీలలో కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల పురుషుల చెస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు కన్వీనర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి తెలిపారు. 22న జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయని, 23న జిల్లా చెస్ జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రతి జట్టు సభ్యులు తమతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు ఫోటోస్టాట్ కాపీలు తీసుకురావాల్సి వుంటుందన్నారు. టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా పరుచూరి గోపి వ్యవహరించనున్నారని తెలిపారు.

వంశీ అనుచరులకు దేవభక్తుని పరామర్శ

ప్రజాశక్తి-కంకిపాడు: గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరులను టిడిపి ఆఫీస్ ధ్వంసం కేసులో పోలీసులు అదుపులోకి తీసుకుని కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారిని వైసిపి పెనమలూరు సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతుందని, వైసిపి కార్యకర్తలు, నాయకులపై కేసులు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని, బడుగు బలహీన వర్గాలే లక్ష్యంగా వారిపై కక్షగట్టి అక్రమ కేసులు మోపుతున్నారని, రాబోయే రోజుల్లో ప్రజల తరపున నిలబడి గట్టి పోరాటం చేస్తామని తెలిపారు.

పలుచోట్ల ఇందిరాగాంధీ జయంతి

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వడ్డాది ఛారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శిష్టా దత్తాత్రేయులు, వడ్డాది రాజేష్, సదర్ల నాగేంద్ర, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం నియోజకవర్గంలో అసెంబ్లీ కోఆర్డినేటర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మూడు బొమ్మలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వెలిశల సుబ్రహ్మణ్యం, చోడవరపు విజయ్ కుమార్, ర్యూనీ రాణి, షేక్ చాన్ బాషా, నండూరి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, రౌతు రాంబాబు పాల్గొన్నారు. **చల్లపల్లి:** చల్లపల్లిలోని కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సీనియర్ నాయకులు మీర్ రిజ్వాన్ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండేటి భాస్కరరావు, జగ్గవరపు బాబూరావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్మూర్తి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా సభ్యుడు కేటీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్ర కమిటీ గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ విగ్రహానికి గాంధీ క్షేత్ర కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు చిట్టిబాబు, ఘంటసాల కన్నయ్య ముళ్ళపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లు కృష్ణ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్ రావు, కోకా ఫణిభూషణ్, బి.భుజంగ నాయక్, వెలిసిల సుబ్రమణ్యం, కొడమంచిలి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దివిసీమ ఉప్పెన మృతులకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ: 1977లో దివిసీమను కబలించిన ఉప్పెన మృతులకు పలు రాజకీయ పార్టీలు ఘన నివాళులర్పించారు. మంగళవారం పులిగడ్డ వద్ద ఉన్న మృతుల స్మారక స్థూపం వద్ద నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకటరామ్ ఆధ్వర్యంలో పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్మూర్తి మృతుల స్థూపం వద్ద పూలదండలు వేసి నివాళులర్పించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్ తనయుడు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పేర్కొన్నారు. మంగళవారం ఘంటసాల మండలం కొడాలి పీఏసీఎస్ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతులు ధాన్యం స్వయంగా విక్రయించుకోలేని పరిస్థితులు ఎదుర్కొన్నారని తెలిపారు. నగదు చెల్లింపులకు కూడా ఆలస్యం జరిగిందని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మార్పు చెందే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నేరుగా రైతులే మిల్లులను ఎంపిక చేసుకుని ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు మద్దతు ధర కల్పించి వారి సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి వాటిని సరిచేసుకోవాలని తెలిపారు. మొవ్వ ఏడిఏ ఎస్.శ్యామల, ఘంటసాల ఏఓ కే.మురళీ కృష్ణ ధాన్యం కొనుగోళ్లపై విధివిధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలపాటి రాణి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, ధాన్యం కొనుగోలు మండల సభ్యులు వేమూరి సాయి వెంకటరమణ, పూషడం సర్పంచ్ అంకం మారుతీ ప్రసాద్, యండకుదురు ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, పంచాయతీ ఈఓ నాగమణి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పరిసే చలపతి, తుమ్మల శంకర్‌రావు పాల్గొన్నారు.

నదీతీరంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని కృష్ణా నది పరివాహ ప్రాంతంలోని నడకుదురు, నిమ్మగడ్డ గ్రామాలు సీఈఆర్జెడ్ పరిధిలో ఉన్నందున ఇసుక అక్రమ రవాణా పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామంలో మంగళవారం భారీ గేట్లను రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇసుక రీచ్‌ల వద్ద హెచ్చరిక బోర్డు లను డిప్యూటీ తాసిల్దార్ శ్రీవాణి, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ రెవెన్యూ అధికారి ముదునూరి అమరేశ్వరరావు ఏర్పాటు చేశారు. ఇసుక అక్రమ రవాణా చట్టరీత్యా నేరం అని ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామాలలో చల్లపల్లి పోలీస్, రెవెన్యూ పికెటింగ్ ఉంటుందని తెలిపారు.

మహిళా సాధికారతపై సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం మహిళా దినోత్సవం మహిళా సాధికారతపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కారాలను వివరించారు. అదేవిధంగా మహిళలు ఏ విధంగా సాధికారత సాధించాలని విషయంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అధ్యాపకురాలు ఎం రాజ్యలక్ష్మి, విజ్ఞాన విహార స్కూల్ తెలుగు టీచర్ మత్తయి వెంకట నిర్మల దేవి, పి విజయలక్ష్మి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కే చంద్రశేఖర్, డిగ్రీ కళాశాల లైబ్రరీ మాస్టర్ వి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ పర్యవేక్షించారు.

కుట్టు శిక్షణా శిబిరం పరిశీలన

ప్రజాశక్తి-ఘంటసాల: మహిళలు స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థిక స్వావలంబన సాధించాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మంగళవారం ఘంటసాల మండలం కొడాలిలో పట్టాభి మెమోరియల్ గ్రామీణ అభివద్ధి సంస్థ, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ వారిచే మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ప్రతి ఏటా వేలాది మంది మహిళలకు శిక్షణ ఇస్తున్న నిర్వాహకులను అభినందించారు. సంస్థ ఫ్యాకల్టీ లంకే సతీష్ తమ సంస్థ సేవలు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-ఘంటసాల: జనసేన పార్టీ ఘంటసాల మండల అధ్యక్షులు కోన రాజశేఖర్ ను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల దాడి ఘటనలో గాయపడి చికిత్స అనంతరం ఘంటసాల మండలం కొడాలి గ్రామంలోని తన స్వగహంలో కోలుకుంటున్న రాజశేఖర్ ను వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు పరామర్శించారు. దాడి ఘటనతో తీవ్ర భయాందోళనలో ఉన్న రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులు, బంధువులకు భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఆందోళన చెందవద్దని, అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట సర్పంచులు చలపాటి రాణి, అంకం మారుతీప్రసాద్, ఎంపీటీసీ సిద్ధినేని కుమార్ రాజా పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో చేపట్టిన వివిధ ఇంజనీరింగ్ పనులు విధిగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో రహదారులు భవనాలు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు రహదారులు, ప్రహరీలు, మురికి కాలువలు తదితర నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. గన్నవరం పెడన గుడివాడ నియోజకవర్గాలలో పనుల పురోగతి మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆలస్యం చేస్తే ప్రయోజనం ఉండదని, కేటాయించిన నిధులు ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. చేపట్టిన ప్రతి పనిలో నాణ్యతలో ఎలాంటి పరిస్థితుల్లో రాజీ పడరాదని హెచ్చరించారు.

ఎయిర్ బిఎన్‌బిలో వెల్‌నెస్, యోగా రిట్రీట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎయిర్ బిఎన్‌బిలో అతిథుల బృందం కోసం ప్రత్యేకమైన వెల్‌నెస్ యోగా రిట్రీట్‌ను నిర్వహించనున్నట్లు సంస్థ జనరల్ మేనేజర్ అమన్ ప్రీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎయిర్ బిఎన్ బి గోవా టూరిజం డిపార్ట్‌మెంట్ మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఒయు) చేసుకుందాని తెలిపారు. సూర్యోదయ వేళ, పచ్చటి ప్రకృతి నడుమ ఈ వైభవోపేత కార్యక్రమం జరునుందని తెలిపారు. ఈ రిట్రీట్ అత్యుత్తమ మానసికోల్లాసం కలిగించేలా తీర్చిదిద్దబడిందన్నారు. ఇది ఒకరి సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సరైన నేపథ్యాన్ని అందిస్తుందన్నారు. ఫిట్‌నెస్ పట్ల తన అంకితభావాన్ని సమతుల్యం చేసుకోవడంలో పేరుగాంచిన సారా ఇప్పుడు గోవాలో ఈ రిట్రీట్ కోసం ఎయిర్ బిఎన్ బికి ఆరోగ్యం, యోగా పట్ల తనకున్న అభిరుచిని తీసుకువస్తోందన్నారు. గోవాలో ఎయిర్ బిఎన్ బిలో మాత్రమే జరిగే ఈ ప్రత్యేక వెల్‌నెస్ యోగా రిట్రీట్‌లో ప్రకృతి అందాల నడుమ, మనస్సు, శరీరం ఒక నూతన వెల్‌నెస్ ప్రోగ్రాంగా రూపొందించామని చెప్పారు.

మాట్లాడుతున్న ఎంఇఒ చిట్టిబాబు

ప్రభుత్వ ఉపాధ్యాయులు కష్టపడి బోధించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రయివేటు పాఠశాలలపై పైచేయి సాధించాలంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు కష్టపడి బోధించాలని మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు సూచించారు. మండలంలోని చిల్లకల్లు, ముక్త్యేశ్వరపురం గ్రామాల్లోని ప్రతినెల నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు చోట్ల హాజరై ఉపాధ్యాయులతో కొన్ని విషయాలపై చర్చించారు. ప్రభుత్వం కల్పించే వివిధ రకాల మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం, దుస్తులు, ఇతర వస్తువులు, పుస్తకాలు, అలంకారప్రాయంగా ఉన్న పాఠశాల ప్రాంగణాలు చక్కని వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో చెప్పే ఈ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని వారికి సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 50శాతం ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌గా నంద్రు పుల్లయ్య రవికుమార్ విద్యాసాగర్ మూర్తి ఆంధ్రయ్య, పార్థసారథి ముత్యాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.వి.ఎస్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అల్పిన్ లిబే డ్యూయల్ జెల్లీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ సంస్థ నుండి మొదటి హృదయం ఆకారపు, డ్యూయల్ లేయర్ జెల్లీని పరిచయం చేసినట్లు సంస్థ ఇన్చార్జి ఆర్.రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందుబాటులో ఉండేలా కేవలం రూ.2కి ఈ జెల్లీ లభిస్తుందని అన్నారు. మృదువైన ఫోమీ పొర, జెల్లీ పొరతో మృదువుగా ఉంటుందని అన్నారు. రుచికరమైన స్ట్రాబెర్రీ రుచి, వినూత్నమైన డ్యూయల్ లేయర్ ఆకృతితో, అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ హార్ట్ ప్రీమియం ఆఫరింగ్‌ను అందుబాటు ధరలలో అందిస్తుందన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి : ఎంపి, ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టిడిపి హయాంలో ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్‌ఎ గద్దె రామ మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్‌లో ఎపిఐఐసి కాలనీలో తూర్పు నియోజకవర్గ ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్, ఎంపి కేశినేని శివనాథ్, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా వెల్లడైన జమైకా అపార్ట్‌మెంట్ వాసుల తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎంపి, ఎంఎల్‌ఎ, కార్పొరేటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే టిడిపి ముఖ్య లక్ష్యమని చెప్పారు. జమైకా అపార్ట్‌మెంట్ వాసులు ఎప్పటినుంచో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్యలను అసలు పట్టించుకోలేదన్నారు. ఐలాకు జమైకా అపార్ట్‌మెంట్ వాసులకు మధ్య చిన్న గీత వంటి సమస్య వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. ఈ సమస్యను అతి త్వరలోనే పరిష్కరించి తాగునీటిని అందిస్తామని అన్నారు. ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్ మాట్లాడుతూ డివిజన్‌లోని జమైకా అపార్టుమెంట్‌లో సుమారు 500 కుటుంబాల నివాసం

సమస్యలు తెలుసుకుంటున్న ఎంపి కేశినేని, ఎంఎల్‌ఎ గద్దె

ఉంటున్నాయని, వారి సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, గొల్లపూడి నాగేశ్వరరావు, పాతూరి సాంబశివరావు, సుంకర దుర్గా ప్రసాద్, ఎస్ఇ శేషుకుమార్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు శ్రీనాథ్ రెడ్డి, సామ్రాజ్యంతో పాటు స్థానిక పెద్దలు కోడూరు ఆంజనేయ వాసు, పచ్చులరావు సీతారామయ్య, ఈడ్పుగంటి వేణుగోపాలరావు, త్రిపురనేని చందు, షేక్ జానీ, బర్మా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీలకు కెబిఎన్ విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల పురుషుల, స్త్రీల యోగా పోటీల్లో కెబిఎన్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎస్‌కెపివి హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. డిసెంబర్ 24న భువనేశ్వర్ (ఒరిస్సా)లో జరిగే అఖిలభారత అంతా విశ్వవిద్యాలయ యోగా పోటీలకు ఎంపికైనట్లు, ఇది తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని నారాయణరావు తెలిపారు. ఎంపికైన వారిలో పురుషుల జట్టులో వైకెఎస్‌డి గౌరీనాథ్ (థర్డ్ ఇయర్ బి ఒకేషనల్), ఎం రాకేష్ (ఫస్ట్ బీఎస్సీ ఎలక్ట్రానిక్స్), బాలికల జట్టులో ఎండి తెహరాన్ (సెకండ్ బీఎస్సీ బయో టెక్నాలజీ), ఎస్‌కె సమీర్ (సెకండ్ బీఎస్సీ బయోటెక్నాలజీ.) ఉన్నట్లు తెలిపారు. వీరు డిసెంబర్ 24నుంచి భువనేశ్వర్‌లో జరిగే అఖిలభారత విశ్వవిద్యాలయాల యోగా

విద్యార్థులను అభినందిస్తున్న కెబిఎన్ కళాశాల యాజమాన్యం

పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరిని ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావును, విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పిఎల్.రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ తదితర అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వాస్తవానికి అద్దం మొపాసా రచనలు

నవలల పరిచయ సభలో వక్తలు

- అనువాదకురాలు బీణదేవికి అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రస్తుత సమాజంలో ఉన్న వాస్తవ పరిస్థితులను అద్దం పట్టేలా మొపాసా రచనలను తెలుగులోకి అనువదించిన రంగుల పరదా, బెల్ అమీ నవలలు ప్రతిబింబిస్తున్నాయని సభలో వక్తలు కొనియాడారు. జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో వేమూరి అనిల్ కుమార్ స్వాతి వేదికపై మంగళవారం జరిగిన నవలల పరిచయ కార్యక్రమానికి శ్రీ శ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించగా అనంతరం సాహిత్య విశ్లేషకురాలు బాలాంత్రపు ప్రసూన బెల్ అమీ నవలను పరిచయం చేస్తూ 18వ శతాబ్దంలో ఫ్రెంచ్ సమాజంలో జరిగిన సంఘటనలు దిగువ మధ్యతరగతి వారిలో, అందమైన మనుషుల,

నవల పరిచయ కార్యక్రమంలో వక్తలు

స్నేహితుల మధ్య, రియాలిటీతో సరికొత్త ఇజాన్ని ప్రతిబింబించారన్నారు. బెల్ అమీ నవలలో ఫ్రెంచ్ గిరీశం కథలో సాధారణ వ్యక్తి జర్నలిస్టుగా స్త్రీ, పురుషుల అవసరాలను ఉపయోగించుకొని పైకి ఎదుగుతూ ఎలా దిగజారి పోయాడో ..! తెలుగు పదాలను ఉపయోగించి మంచిగా అనువాదం చేసిన బీణ దేవికి అభినందనలు తెలిపారు. సాహితీ కథకులు సిహెచ్.రాజగోపాల్ మాట్లాడుతూ కథల అనువాదంలో చాలా సమస్యలు ఉన్నా, అనువాద కథలు మనకు ముఖ్యమన్నారు. రెండు పరస్పర వైవిధ్యం గల వ్యక్తుల జీవితం ఎలా..? సాగుతుందో..? స్త్రీ హక్కులు, స్వశక్తి, ప్రతిభను జీవిత గమనంలో సంబంధాలను, సంచాలనలను, మోపాసా రచనల అనువాదంతో బీణా దేవి పాఠకులకు పఠనాశక్తిని పెంచాయన్నారు. విబిఎఫ్ఎస్ కార్యదర్శి కె.లక్ష్మయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజ ప్రభావంలో అవినీతిపరులు కొందరు హీరోలుగా చలామణి అవుతున్నారని, గెలిచి వ్యవస్థను శాసిస్తున్నారని, అటువంటి జీవన గమనాన్ని మనం పరిశీలిస్తే ఈ రంగుల పరదా, బెల్ అమీ నవలలు ప్రస్తుత వ్యవస్థకి ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ లక్ష్మీ, సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, సాహితి ప్రియులు, పాఠకులు పాల్గొన్నారు.

రెండురోజులు దుర్గగుడి ఘాట్ రోడ్డు మూసివేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొండ రక్షణ చర్యల్లో భాగంగా శ్రీ ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ వారు మైగ్రేషన్ వర్క్ చేపట్టడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఈ నెల 20, 21 బుధ, గురువారాలు ఘాట్ రోడ్డు మూసి వేయనున్నట్లు ఆయల కార్య నిర్వహణాధికారి కె.ఎస్.రామారావు మంగళవారం తెలిపారు. కొండ రక్షణ చర్య పనుల్లో భాగంగా మెటీరియల్, క్రేన్, ఇతర పని సామాగ్రిని ఘాట్ రోడ్డులో ఉంచుకొని పనులు చేయటానికి వారు రెండు రోజులపాటు కోరిన నేపథ్యంలో ఘాట్ రోడ్డు మూసివేస్తామని తెలిపారు. యాత్రికులు, వివిఐపిలు, సిబ్బంది కనకదుర్గా నగర్ మీదుగా లిఫ్ట్ మార్గమును వినియోగించుకోవాలని కోరారు. యాత్రికులకు వినాయక గుడి, స్నానాల రేవుల నుండి కనకదుర్గానగర్ వద్దకు రూటు తెలుపుతూ ఉచితంగా బస్సు సౌకర్యాం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు.

ఇన్నోవియా మోటార్స్ వెస్పా ద్విచక్ర వాహనం విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పియాజియో ప్రతిష్టాత్మక ద్విచక్ర వాహన బ్రాండ్‌లు వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత రిటైలర్ అయిన ఇన్నోవియా మోటర్స్, వాహనాలను డెలివరీ చేసినట్లు సంస్థ సిఇఒ ఎ.వినోద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెంజ్ సర్కిల్‌లోని తమ ప్రీమియం షోరూమ్‌లో 25వ ఏప్రిలియా ఆర్ఎస్ 457ని వలిశెట్టి వెంకటేష్‌కి డెలివరీ అందించామని తెలిపారు. ఈ వాహనాన్ని ఇన్నోవియా మోటర్స్ సిఇఒ వినోద్ రెడ్డితో కలిసి ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బాబూరావు ఆయనకు అందజేశారు. ఏప్రిలియా ఆర్ఎస్457 రేసింగ్ స్ట్రిప్స్, ఒపలెసెంట్ లైట్, ప్రిస్మాటిక్ డార్క్ అనే మూడు విభిన్న రంగులతో వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీనికి రూ.4.11 లక్షల ఎక్స్ షోరూమ్ ధర ఉందన్నారు.

ఎంఎల్‌ఎ సుజనాను కలిసిన సామినేని

ప్రజాశకి - జగ్గయ్యపేట : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజన చౌదరి)ని జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, అత్తులూరి వెంకటేశ్వరరావు, మరుపిల్ల రాజేష్, జనసేన నాయకులు బాడిత శంకర్, బెస్ట్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సంతోష్ కృష్ణ, పెనుగంచిప్రోలు వైస్ ఎంపిపి గుంటుపల్లి శ్రీనివాసరావు (వాసు) తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.